శత్రువుని అంతం చేయాలని అతడు చేసిన ప్రయత్నం ఎలా ఎదురు తిరిగింది?

# వసాపోలింగా

గంటి రమాదేవి కథ

అయిటికన్ లేబొరేటరీస్‌వాళ్లు ఏర్పాటు చేశారు ఆ మీటింగు. సిలోను మహారణ్యాలలో చాలా అరుదుగా కన్పించే పామును, హ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ శ్రీలంక, డైరెక్టర్ మెండీస్ ధర్మ వర్ధనే ఆ రోజు ప్రదర్శిస్తాడు.

అయిటికన్ లేబరేటరీస్‌లో ట్రాపికల్ డిసీజస్ డివిజన్ అధిపతి శేషాద్రి అది ఏర్పాటు చేశాడు. శేషాద్రికి ఇంకా ముప్పై దాటలేదు. అందంగా, బలంగా, ఆరోగ్యంగా వుంటాడు. కాని, చాలామందికి తెలియదు. ఆ అందమైన మొహం వెనుక బుసలుకూట్టే విషనాగుల వల్మీకం వుందని. బై హుక్ ఆర్ క్రూక్ తను అనుకున్నది సాధించగల తెలివితేటలు, అడ్డువచ్చిన వాళ్లని నిర్దాక్షిణ్యంగా నిర్మూలించగల క్రౌర్యం అతనిలో దాగి వున్నాయి. నవ్వుతూ కత్తులు గుండెల్లో దించగలడు. అతి చిన్న వయసులో ప్రిస్టేజియస్ అయిటికన్ లేబరేటరీస్ డివిజనల్ హెడ్ కావడం చిన్న విషయమేమీ కాదు. శేషాద్రికన్నా మేధావులకి ఆ పదవి దక్కలేదు. క్రిమినల్ శేషాద్రి ఏ క్రైం చేశాడో మరి పదవికోసం.

కలకత్తాలో ఒక పరిశోధనాశాల 'స్నేక్ వాక్సీన్' తయారుచేసింది. ఆ వాక్సీన్ తీసుకున్నవాళ్లు పాముకాటు విషాన్నుంచి పూర్తి రక్షణ పొందుతారు. ప్రతి రెండేళ్లకూ ఆ వాక్సీన్ తీసుకోవాలి. వాక్సీన్ సత్ఫలితాలనే ఇస్తోంది. కాని అది తీసుకున్నవాళ్లకే, రంగు మారిపోయి, వికృతమైన చర్మం అంతరిస్తోంది. ''పాము కాటు వుందో లేదోకాని, ఈ మందుపోటు భయంకరం'' అన్న టాక్ పశ్చిమ బెంగాల్‌లో వచ్చేసింది. లక్షల రూపాయల రీసెర్చి బుగ్గిలో పోసిన పన్నీరులా అయ్యేటట్టుంది.

కలకత్తానుంచి ఒక సైంటిస్టుల బృందం ఒకరోజు ముందే వచ్చేసింది. హోటల్ కృష్ణా ఓబెరాయ్‌లో మకాం పెట్టి మెండీస్ ధర్మవర్ధనే



గురించి ఎదురుచూస్తోంది. అరుదైన ఆ పాము విషం తను రీసెర్చిలో ఉపయోగపడుతుందని వాళ్ల నమ్మకం - ఆశా!

డెక్కన్ కాంటినెంటల్ హోటల్లో కాన్ఫరెన్స్ హాల్లో ఆ మీటింగ్. కృష్ణా ఒబెరాయ్‌లో కాన్ఫరెన్స్ హాలు దొరకలేదు ఆ రోజుకు.

సైంటిస్టులు మాత్రమే వస్తారనుకున్న ఆ మీటింగు మామూలు జనంతో నిండిపోయింది.

ఆ అరుదైన పావు ఎలా వుంటుందో చూద్దామని కుతూహలం వున్నవాళ్లందరూ వచ్చారు. ఆరోజు ఆదివారం. సెలవు కారణంగా చాలామందే వచ్చారు.

కాన్ఫరెన్స్ హాలు లైట్లతో దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. స్టేజిమీద ఆరు కుర్చీలు వున్నాయి. డాక్టర్ మెండీస్ ధర్మవర్ధనే, ట్రాపికల్ డిజీసెజ్ డివిజన్ అధిపతి అయిటికన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ డాక్టర్ జిమ్మర్‌మేన్... జిమ్మర్‌మేన్ జర్మన్.

మిగిలిన రెండు కుర్చీలు ఖాళీగా వున్నాయి. కలకత్తా లేబరేటరీ వాళ్లగురించి ఒకటి, హెల్త్ మినిస్ట్రీ అఫీషియల్ గురించి ఒకటి కేటాయించారు.

డాక్టర్ మెండీస్‌ను వేదికమీదకు ఆహ్వానించాడు శేషాద్రి. అలాగే జిమ్మర్‌మేన్, సుబ్రహ్మణ్యాన్ని, కలకత్తా లేబరేటరీనుంచి వచ్చిన పాండేని వేదికమీదకి పిలిచాడు. హెల్త్ మినిస్ట్రీ అఫీషియల్ ఇంకా రాలేదు.

మెండీస్ తనతోపాటు రెండు పెద్ద పెద్ద పెట్టెలు పట్టుకువచ్చాడు. ఆరు అడుగుల పొడవు రెండడుగుల వెడల్పూ వున్న పెట్టె ఒకటి. పది అడుగుల పొడవు, రెండు అడుగుల వెడల్పున్నది రెండోది.

పరిచయాలు అయిన తర్వాత సభ ప్రారంభమైంది.

★ ★ ★

సౌందర్య నాయకి, మధురలో పూసే మల్లెపువ్వులా వుంటుంది. గింజల్లేని ఆఫ్గన్ ద్రాక్షపండులా తియ్యగా మాట్లాడుతుంది. దానిమ్మపండు గింజలా ఆకర్షణీయంగా వుంటుంది. బటానీ పువ్వులాంటి నాజూకైన చీర కడుతుంది. ఎప్పుడూ, సంగీతమంటే ప్రాణం. తియ్యటి గొంతుతో చక్కగా పాడుతుంది. అయిటికన్ లేబరేటరీలో లేబ్ టెక్నీషియన్, సాహిత్య అభిలాషకూడా వుంది.

సౌందర్య నాయకి బి.ఎస్‌సీ వరకు చదువుకుంది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో లేబరేటరీ టెక్నీషియన్‌గా చేరింది. తర్వాతే అయిటికన్ లేబరేటరీలో మంచి ఆఫర్ వస్తే గవర్నమెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసి, కొత్త ఉద్యగంలో చేరింది.

తుషార శీతల పాతః వర్షంలో తడిసిన గులాబీలా వున్న సౌందర్య నాయకి శేషాద్రి విషపు చూపుల్లో పడింది. ఈ రోజు అంకురార్పణ జరిగింది. రాబోయే భయంకర అనుభవాలకు రాబోయే దుర్దినాలకు శేషాద్రికి కాదు. సౌందర్య నాయకికి.

ఫార్మాస్యూటికల్ డివిజన్‌లో పనిచేస్తున్న సౌందర్య నాయకిని తన డివిజన్లోకి మార్పించుకున్నాడు శేషాద్రి. అంతకుముందు చేరిన రెబక్కా, సుశీల, శారదలాగా సౌందర్యనాయకి అంత సులభమైన టార్గెట్ కాదని కొద్దిరోజుల్లో తెలుసుకున్నాడు.

రెబక్కా తెల్ల గులాబీలాంటి శరీరం శేషాద్రి పరమైంది వారం తిరిగే లోపలే. సుశీల మంచిగా లొంగలేదు. ఉద్యోగం పోతుందని భయపెట్టి లొంగదీసుకున్నాడు.

శారదకు అతి అరుదైన వ్యాధానం చేస్తేగాని దారికి రాలేదు. పెళ్లి... ఆమె నమ్మి శరీరాన్ని అర్పించుకుంది. పండుతిన్న తర్వాత తొకక పడేసినట్టు వాళ్లందర్నీ విసర్జించాడు శేషాద్రి. వాళ్లంతా ఇప్పుడు దాదాపుగా మెంటల్ రెక్స్! సౌందర్యనాయకి, రెబక్కాలా పార్టీలకు ప్రెజెంట్స్‌కీ లొంగలేదు. సుశీలలా ఉద్యోగం పోతుందని భయపడలేదు. శారదలా నమ్మలేదు. "అయినప్పుడు చూద్దాం - మన పెళ్లి. అంతవరకూ

ఈ చాటుమాటు వ్యవహారం నాకు నచ్చదు'' అని ఖచ్చితంగా చెప్పేసింది.

శేషాద్రి మ్యూనిచ్‌లో ఆరు వారాల అడ్వాన్స్‌డ్ టెక్నికల్ ట్రెయినింగ్ కోసం వెళ్లాడు. అక్కడనుంచి సౌందర్య నాయకికి అందమైన కవిత్వంతో ప్రేమ లేఖలు అవాశాడు. ఆమె అంతే అందమైన భాషలో జవాబులిచ్చేది. మంచి సాహిత్యమంటే ఆమెకు వల్లమాలిన అభిమానం.

సౌందర్య నాయకి శేషాద్రిని పూర్తిగా నమ్మింది దీనితో.

మ్యూనిక్‌నుంచి తిరిగొచ్చిన శేషాద్రికి సౌందర్యనాయకి ఘనస్వాగతాన్నిచ్చింది. హృదయపూర్వకంగా ఆహ్వానించింది.

''శేషూ నీలో ఇంత భావుకుడు, కవి వున్నాడని అనుకోలేదు. భావుకులూ, కవులూ, రచయితలూ ఎన్నటికీ మోసగాళ్లు కారు'' అంది ఇంటికి తీసుకువెడుతూ.

''సుఖంలేదు'' అనుకున్నాడు శేషాద్రి ఇంటికెళుతూ. సౌందర్య నాయకి మంచి భోజనం మాత్రమే పెట్టింది.


అప్పుడు తెలియలేదు ఆమెకు తన అభిప్రాయం ఎంత తప్పో.

శేషాద్రి గురి డివిజన్‌నుంచి మొత్తం లేబరేటరీ డైరెక్టర్ మీదకు సోకింది. డైరెక్టర్ సుబ్రమణ్యానికి చాపకింద నీళ్లు వస్తున్నట్టు తెలియదు. ఈ లోపల శేషాద్రి జీవితం అనుకోని మలుపు తిరిగింది.

పరమపద సోపానంలో నిచ్చెనవరకు వచ్చి ఆగాడు. అక్కడ కనిపించాడు రంగభాష్యం. రంగభాష్యం తన చిరకాల మిత్రుడైన జిమ్మర్‌మాన్‌తో మాట్లాడేటట్టు, దానికి ప్రతిఫలంగా శేషాద్రి, రంగభాష్యం కూతురు లాజ్‌వంతిని వివాహమాడేటట్టు.

శేషాద్రి లాజ్‌వంతిని చూశాడు. రూపసే... లాజవంతి పేర కడపలో పదెకరాల మామిడితోట, రాయలసీమ ఆల్కలీస్ అండ్ సలయిన్స్ కంపెనీలో షేర్లూ, లాజవంతి తల్లి వదిలేసిన జవహరీ వున్నాయి. లాజవంతి రంగభాష్యానికి ఒక్కతే కూతురు. రాజభవనంలాంటి ఇల్లూ, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జిమ్మర్‌మేన్ ఇప్పించిన ఫార్మస్యూటికల్ సోల్ డిస్ట్రిబ్యూషన్ అంతా కలిపితే కోట్లలో వుంటుంది.

వెంటనే ఒప్పుకున్నాడు.



సౌందర్యనాయకికి ఈ విషయం తెలిసింది.

''శేషూ ఇది నిజమేనా... మన పెళ్లి విషయం మా బంధువర్గంలో గుప్తమంది. నేను మా వదినకు, అమ్మకు చెప్పానంతే. ఇప్పుడందరికీ తెలిసిపోయింది. నీ ఫోటోకూడా ఇచ్చాను...''

శేషాద్రి వెటకారంగా నవ్వి అన్నాడు.

''నీతో ప్రేమ - కంచి గరుడసేవలాంటిది. అద్దాల బీరువాలో పండులా ఊరింపేతప్ప సుఖంలేదు. నా కోరిక ఒక్కసారన్నా తీర్చావా?''

''అయితే ఇదంతా నా శరీరం గురించేనా''

''డెఫినెట్లీ - లేకపోతే ఒక లేబరేటరీ టెక్నీషియన్ని... ఒక క్లరికల్ గ్రేడు టెక్నీషియన్ని పెళ్లిచేసుకోవడానికి నేను ఫూల్నికాను..''

''అయితే నా జీవితం'' ఉక్రోషంగా అంది సౌందర్యనాయకి. ఆమె ఇంత మోసానికి ఎప్పుడూ గురికాలేదు. పెద్ద షాక్!

''సర్దాగా గడుపుదామంటే హోటలు బుక్‌చేస్తా'' వెటకారంగా నవ్వుతూ కన్నుకొట్టాడు.

''ఛీ... ఛీ ఇంత మోసం చేస్తావా? మన ఎం.డి.కి చెప్తా''

''వాడు ఎన్నాళ్లుంటాడు. కొన్నిరోజుల్లో నేనే ఎండీని. అప్పుడు నిన్ను ఊస్ట్ చేస్తా''

సౌందర్యనాయకి రక్తం సలసలా మరిగింది. శేషాద్రి మాటలతోను, చేష్టలతోను.

''శేషాద్రీ! నేను చేతులు కట్టుకుని కూర్చోను. నీ అంతం చూస్తాను. నువ్వు నాకు రాసిన లెటర్సున్నాయి. బొంబాయి వెళ్లి జిమ్మర్‌మేన్‌కి అంతా చెప్తా. అలాగా రంగభాష్యానికి - లాజ్‌వంతికి కూడా. అప్పుడు ఎవరికి వస్తుందో ఊస్టింగ్''

శేషాద్రి తను చేసిన పొరపాటు అర్థమైంది. జిమ్మర్‌మేన్‌కు ఈ తన డైరెక్టర్లు మోరల్‌గా 'ఎబౌవ్ బోర్డ్' వుండాలి. ఐ విల్ ఎక్స్‌క్యూజ్ యువర్ ఇన్‌ఫిసియెన్సీ అండ్ స్లోనెస్, బట్ నాట్ మోరల్ టర్పిట్యూడ్ అంటాడు జిమ్మర్‌మేన్. జిమ్మర్‌మేన్ నిప్పులాంటివాడు. తన ట్రిక్స్ పనిచేయవు.

తన ఆశల సౌధం, పంచరంగుల రథంలాంటి తన భావిజీవితం కూలి, ధూళిలో కలవడం ఖాయం.

శేషాద్రి మనసులో భయంకరమైన విషసర్పం బుసకొట్టింది. ధూళిలో కలవడం ఖాయం.

శేషాద్రి మనసులో భయంకరమైన విషసర్పం బుసకొట్టింది. సౌందర్యనాయకి ఇక బతకకూడదు. అది ఏమైనా చేసే లోపలే దాన్ని పైకి పంపించాలి.

ఆరోజు సాయంత్రమే ప్రొఫెషనల్ కిల్లర్‌ని కలిశాడు. పేరు బాలసింహం. శేషాద్రి అతన్ని ఇదివరకు రెండుసార్లు వాడుకున్నాడు.

బాలసింహం తన చేతికి మట్టి అంటుకోనివ్వడు. అలాగే తన క్లయింటుమీదా అనుమానం రాదు. రోడ్డు దాటుతున్నప్పుడు ఏక్సిడెంట్ జరుగుతుంది. వంటింట్లో గ్యాస్ సిలిండర్ పేలుతుంది. లేదా ఎలక్ట్రిక్ షాక్ తగులుతుంది.

బాలసింహం సౌందర్యనాయకిని ఎలిమినేట్ చేయడానికి ఒప్పుకున్నాడు.

మామూలు ప్లానుకు భిన్నంగా!

''అమ్మాయి కొబ్బరిముక్కలా వుంటుంది. కిడ్నాప్ చేసి అనుభవించి చంపేస్తాం'' బాలసింహం కన్నుగీటుతూ అన్నాడు.

శేషాద్రి మొహం వికారంగా పెట్టి అన్నాడు ''వద్దు వద్దు. ఆ అమామ్మి చాలామంచిది''

బాలసింహం వికటంగా నవ్వి, ''మరయితే ఎందుకుచ పమంటున్నావ్! మా దగ్గరకు కేసు వచ్చేంతవరకే - ఆ తర్వాత నా ఇష్టం'' అన్నాడు. బాలసింహంతో పెట్టుకుంటే వచ్చే ప్రమాదం శేషాద్రికి తెలుసు. అందుకే నోరెత్తలేదు.

సరిగ్గా అదేరోజు సౌందర్యనాయకికి ఫెళ్లన

జ్వరం వచ్చింది.

★ ★ ★

డాక్టర్ మెండీస్ పాములగురించి వివరిస్తున్నాడు. ''పాము శీతల రక్తం గల జీవి. అందుకే చలి దేశాల్లో పాములు అరుదు. వందల రకాల పాముల్లో ఏడెనిమిది రకాలే విషపూరితమైనవి. మనిషికి, పెంపుడు జంతువులకు ప్రమాదం కలిగిస్తాయి''

శేషాద్రికి బోరుగా వుంది. ఈ వివరాలు అందరు సైంటిస్టులకూ తెలుసు.

మామూలు జనం ఆసక్తిగా వింటున్నారు. వాళ్లలో ఏదో ఎక్సయిటమెంట్. ఆ అరుదైన పాము ఎంత పెద్దది? ఎంత భయంకరంగా వుంటుంది? మెండీస్ ఇంకా ఎప్పుడు చూపిస్తాడు దాన్ని...

మెండీస్ పాము విషం మనిషిని ఎలా చంపుతుందో వివరిస్తున్నాడు. ''ఒక రకమైన విషం నాడీ మండలం మీద పనిచేస్తే రెండో రకం రక్తంమీద పనిచేసి దాన్ని గడ్డకట్టిస్తుంది. పాముకాటు చాలా బాధాకరమైనది. ఇప్పుడు మీకు కొన్ని పాములు చూపిస్తాను'' అని వెనకాల వున్న పెట్టెని స్టేజీమీదకు ఎత్తుగా పెట్టిన టేబులుమీద పెట్టించాడు. పెట్టె మూత తెరిచాడు.


లోపల అద్దాల అరలు! వాటిలో రకరకాల పాములు - ఎడారి నాగుపాములు, సముద్రపు పాములు, ఎర్రతాచులు, నల్లత్రాచులు, గోధుమ త్రాచులు, తెల్ల త్రాచులు. భయంకరంగా బుసలు కొడుతూ ఎగిరెగిరి పడుతున్నాయి. తాటిపాములు, కట్లపాములు, పసిరిక పాములు, కులకులలాడుతూ పెట్టెల్లో తిరుగుతున్నాయి.

''వీటిలో ఈ ఒక్క నల్లతాచు విషం మనలో సగం మందిని చంపుతుంది. రెండు మూడు పాములు మననందరినీ చంపగలవు''

జనం భయంతో నిశ్శబ్దమైపోయారు.

''భయపడకండి. పాము కాటువేసినా విషం శరీరంలోకి వెళ్లకపోవచ్చు. మన బట్టలు, మూవ్‌మెంట్స్ మనివీ, పామువీ కూడా పాము కోరల్లో వున్న విష పరిమాణం - ఇవన్నీ పాము విషాన్ని, దాని ప్రభావాన్ని మార్పు చేస్తూ వుంటాయి''

''అయితే వీటన్నింటిని మించిన మహా ప్రమాదమైన పాము 'కింగ్ కోబ్రా' - నాగరాజు.



# కరిష్మా బోయ్‌ఫ్రెండ్

సుప్రసిద్ధ హిందీనటి కరిష్మాకపూర్‌ని ఇటీవల హైదరాబాద్‌లో కూలీ నెం.1 హిందీ చిత్రం (తెలుగులో చిన్నల్లుడు) షూటింగ్‌లో కలిసినప్పుడు ఈ చిత్రంలో హీరో గోవిందా! నా బోయ్ ఫ్రెండ్ అని అప్పట్లో పత్రికలు రాశాయి. మరి ప్రస్తుతం ఆ బోయ్‌ఫ్రెండ్ సల్మాన్‌ఖాన్‌తో ఈ చిత్రంలో నటిస్తున్నాను'' అంటున్నప్పుడు ప్రక్కనే కూర్చున్న గోవిందా ముసిముసి నవ్వులు నవ్వుతూ కూర్చున్నాడు. అంటే హిందీ పత్రికలురాసే గాసిప్స్‌లో నిజం లేకపోలేదు అనడానికి ఇదో ఉదాహరణ.

- సుబ్బారావు

మనిషి కనబడితే ఇది పారిపోదు. తరిమి తరిమి కరుస్తుదం. ఏనుగునైనా తన కాటుతో చంపేస్తుంది. ఇది ఇతర పాముల్ని తింటుంది. పారడాక్స్‌కల్ సిష్షన్. పరిసరాల్లో పాముల్ని చంపి విషాన్ని తగ్గిస్తుంది. తన విషాన్ని పెంచుకుంటుంది'' అని పెద్ద పెట్టె తెరిచాడు మెండిస్.

అందులో వుంది పన్నెండడుగుల కింగ్ కోబ్రా... మృత్యుదేవతకు మరో రూపంలా ఎర్రటి నోరు తెరిచి నాలుకతో అద్దాల తలుపులను బద్దలు కొట్టాలని ప్రయత్నిస్తూ.

సభికులు ఊపిరి బిగపట్టారు భయంతో.

మెండిస్ నవ్వుతూ అన్నాడు. ''ఆ గ్లాసు తలుపులు చాలా గట్టివి. బులెట్ ప్రూఫ్ అది బయటకురాలేదు''

''శేషాద్రికూడా ఇంట్రస్టుగా చూస్తున్నాడు రేర్‌గా కనిపించే 'కింగ్ కోబ్రా' ని. దట్టమైన మైసూరు అడవుల్లో వుంటాయట ఇవి. ''ఎంత అందంగా వుంది'' అనుకున్నాడు శేషాద్రి. ఒక విషనాగు మరొక విషనాగుని గుర్తించింది.

మెండిస్ పెట్టెల తలుపులు మూసేశాడు. అరుదైన పాముని చూపుతాడనుకున్న మెండిస్ పాములున్న పెట్టె మూసివేయడంతో జనం నిరుత్సాహపడ్డారు. దానికోసమేకదా ఇంతసేపు కూర్చుంట.

మెండిస్ నవ్వుతూ చూశాడు జనాన్ని. ''మీ ఫీలింగ్ నాకు అర్థమైంది. ప్రపంచంలో అరుదైన పాముని ఇప్పుడు చూపిస్తాను. ఇది 'కాండీ' సమీపంలో వున్న దట్టమైన అడవుల్లో యాధృచ్చికంగా దొరికింది. ఇది లోకల్‌గా వున్న జనానికి తెలుసు. దీనిపేరు 'వసాపోలింగా' రఫ్‌గా దానర్థం విషపు కట్లపాము అని. ఇది కింగ్ కోబ్రాను కాటేసి చంపగలదు''

మెండిస్ ఊక చిన్న పెట్టె తెరిచాడు. ఆ పెట్టెలో చిన్న గాజు పెట్టె. దానిలో వుంది 'వసా పోలింగా'. కింగ్ కోబ్రాను కాటేయగల సత్తా వున్న పాము.

మెండిస్ మోచేతులవరకు రబ్బరు తొడుక్కుని పైన తన పొడుకు చేతుల చొక్కా కప్పి ఆ పాముని బయటకు తీశాడు.

దాదాపు ఆరంగుళాలు వుంది. సన్నగా ములక్కాడలా వుంది.

ఫ్రెంచి వైన్ తయారుచేయడానికి ఉపయోగించే ద్రాక్షపండులా, ఎరుపుదేలి నలుపు వుంది. మెండిస్ చేయి తగిలిన ఆ పాము బుసకూడా కొట్టలేదు.

''ఇదా'' అన్నట్లు జనం నాలుక చప్పరించారు. అప్పుడన్నాడు మెండిస్.

''దీని సైజు మరీ నిరాశపరిచేదిగా వుంది. అందుకే నేను మొదటే మనవిచేసాను. ఇది అరుదైనది అన్నాను. అపూర్వమైనది అనలేదు.

అయితే ఈ పాము కాటుకి విరుగుడు లేదు. దీని విషాన్ని గుండుసూది మొనకి తగిలినంత తీసుకుని వెయ్యిపాళ్లు డైల్యూట్ చేసి ఏనుక్కి ఇచ్చినా అది ఛస్తుంది. వానపాములా వుండే ఈ వసాపోలింగా కింగ్ కోబ్రాను ముఖాముఖీ ఎదుర్కోదు. పన్నెండడుగుల దాని శరీరంలో ఏదో ఒక దగ్గర కరిచి జారుకుంటుంది. ఈ చిన్నపాము విషం పెద్ద పామును చంపేస్తుంది. అయితే ముఖ్యమైన విషయం ఇది కరిచిన ఏ ప్రాణీ వెంటనే చావదు. ఒక్కోసారి వారం, పదిరోజులుకూడా మామూలుగా వుండి హఠాత్తుగా మరణిస్తుంది. ఏ పోస్టుమార్టంలోనూ దీని విషం కనపడదు. స్నేక్ వాక్సిన్ తయారుచేయడానికి ఎంతో విషం కావాలి. అది చాలా శ్రమతో కూడుకున్న పని. ఎన్ని వందల పాములో కావాలి దానికి. ఈ వసాపోలింగా ఒకటి లేదా రెండు చాలు. అందుకే ఇది అరుదైనది''

జనం ఆసక్తిగా ఆరంగుళాల పామును

చూస్తున్నారు. వాళ్లకు నమ్మకం కలగడంలేదు. ఇది ఇంత ప్రమాదకరమైనదా?

శేషాద్రి ముఖంలో హఠాత్తుగా చిరునవ్వు వచ్చింది. గబుక్కున లేచాడు.

స్టేజీమీదున్న మెండీస్‌తో ఏదో చెప్పి హోటల్ రిసెప్షన్‌వైపు వెళ్లాడు. అక్కడనుండి బాలసింగానికి ఫోను చేశాడు. బాలసింగం అనుచరుడు పలికాడు.

''నే చెప్పిన పని చెయ్యొద్దని చెప్పు సింగంతో'' రహస్యంగా అన్నాడు శేషాద్రి.

సౌందర్యనాయకిని ఎలా అంతం చేసిని ఏదో కొంత క్లూ మిగిలిపోతుంది. అందులో బాలసింగం ఎత్తుకుపోయి తన సరదా తీర్చుకుని హతమారుస్తానన్నాడు. ఆ టైములో ఏదన్నా జరిగి సౌందర్యనాయకి తప్పించుకుంటే? లేక ఆమె ముందుచూపుతో తను రాసిన ప్రేమలేఖలన్నీ ఒక కవరులో పెట్టి 'నేను కనపడని మరుక్షణం తెరవాలని ఏ పోలీస్ స్టేషన్‌కో, లాయరుకో ఇస్తే? తను చేసిందంతా బుగ్గిపాలవుతుంది.

మెండీస్ తెచ్చిన వసపోలింగా తన సమస్యకి పరిష్కారంలా కనపడుతోంది. అది తన కస్టడీలో వుంటుంది. దాన్ని నేర్పుగా వాడుకుంటే ఏ సింప్టమ్ చూపకుండా సౌందర్యనాయకి గుటుక్కుమంటుంది. తర్వాత ఆమె లెటర్స్ బయటపడినా తనని ఎవరూ ఏమీ చెయ్యలేరు. నో ఎవిడెన్స్ - అదీకాక ఈ పాము విషం చాలా రోజులు రక్తంలో నిరపాయంగా వుండి, ఒక్కసారి పనిచేసి, విషయపు లక్షణాలు చూపకుండానే అంతరిస్తుంది. స్నేక్ వాక్సీన్‌కు వెరీ పర్ఫెక్ట్. మర్డర్‌కి వెరీవెరీ పర్ఫెక్ట్.

శేషాద్రికి అవతలి మనిషి మాటలు ఫిరంగుల్లా చెవిలో దూరాయి.

''మా బాస్ ఆమెను ఎప్పుడో చంపేశాడు. ఇంతేసేపా?'' అన్నాడు. శేషాద్రి చేతిలో రిసీవర్ జారి క్రిందపడింది. రిసెప్షనిస్టు అన్నాడు.

''ఆర్ యూ ఆల్‌రైట్?''

బాలసింగం సౌందర్యనాయకి ఇంటిముందు కాపుకాచాడు. మూడు రోజులనుంచి చేస్తున్నాడా పని... ఆమెను ఎత్తుకుపోయి తన ముచ్చట తీర్చుకుని కడతేర్చాలని.

ఈ మూడురోజులూ ఆమె బయటకు రాలేదు. నాలుగోరోజు తన అసిస్టెంట్‌తో అన్నాడు. ''మన వృత్తికి వ్యతిరేకంగా చేస్తున్నాం. మనం ప్రొఫెషనల్ కిల్లర్స్‌మి. కిడ్నాప్ అండ్ రేప్ మన

## నీరసం

''వారం రోజులనుండి మా ఆయన భోజనం చేయట్లేదే''

''పాపం బాగా నీరసించి పోయుంటారు?''

''అవునే తిండిలేక నేను బాగా నీరసించిపోయాను''

- సిహెచ్.వి.వి.మూర్తి (కొమరగిరిపట్నం)



పనికాదు. నా వృత్తికి ద్రోహం చేశాను. ఈ మూడురోజులూ వేస్ట్. ఇక ఈ రోజు సౌందర్య నాయకి ఫినిష్. నో కిడ్నాప్''

ఆ సమయంలో -

సౌందర్య నాయకి మంచంచుట్టూ దిగులుగా ఆమె తల్లీ, తండ్రీ, అన్నయ్య, చెల్లెలు, ఇద్దరు తమ్ముళ్లు నిలబడి వున్నారు. ఆమె జ్వరం తగ్గలేదు. ఎన్ని మందులు, ఇంజక్షన్లు, లేబ్ టెస్టులూ అయ్యాయి. జ్వరం వచ్చినప్పటినుండీ పరిస్థితి దిగజారుతోంది. యాంటీ బయాటిక్స్ పనిచేయడంలేదు.

ఆమెను ట్రీట్ చేస్తున్న డాక్టర్‌కు ఆరోజే తెలిసింది. ఆమె జ్వరం తగ్గదు. ఆమెనది బలితీసుకునే తీరుతుంది. బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీ బయాటిక్ రిజల్టు ఇవ్వకపోతే. ఏ స్పెసిఫిక్ డ్రగ్ ఇవ్వాలన్నది అంతుబట్టలేదు.

ఆమెను 'స్టెఫిలో కోకై' బ్యాక్టీరియా పీడిస్తోంది. వైరస్ అంత భయంకరమైనది కాదు బ్యాక్టీరియా. కాని ఇది మనిషి శరీరాన్ని ఒక గంటకు ఒక మిల్లీ మీటరు చొప్పున తినేసే నరమాంసభక్షకి. ఎస్. కోకై దానిక ఇసర్జరీ మంచి ట్రీట్‌మెంట్ ప్రారంభదశలోనే. ఇప్పుడు ఈ బ్యాక్టీరియా లంగ్, హార్ట్, లివరులో ప్రవహించింది. వాటిని తినేస్తోంది. శరవేగంతో.

సౌందర్యనాయకి వళ్లు తెలియకుండా పడి వుంది.

ఆమె కుటుంబం వాళ్లు ఆమెను బతికించమని వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు.

ఆమె బతకదు... ఆ విషయం వాళ్లకు చూచాయగా తెలుస్తోంది. ఎస్. కొకై బ్యాక్టీరియా చాలా అడ్వాన్సు స్టేజిలో వుంది.

★ ★ ★

మీటింగ్‌నుంచి వచ్చిన శేషాద్రి చాలా టెన్షన్‌లో వున్నాడు.

బాలసింగం గురించి చాలాసార్లు ఫోను చేశాడు.

రాత్రి పది తర్వాత దొరికాడు.

''బాస్! ఈసారి నేను ఫెయిలయ్యాను... మూడురోజుల్నుంచి ఆ మనిషి బయటకు రాలేదు. ఇంటి దగ్గర కాపు వేశాను. ఇరవైనాలుగ్గంటలూ ఆమెదగ్గర ఎవరో ఒకరు వుంటున్నారు. దగ్గరగా వెళ్లి చూశాను. మంచంమీద పడుకుని వుంది.''

''ఏమయింది. చంపావా?'' ఆదుర్దాగా అడిగాడు.

''లేదు. ఫెయిలయ్యాను'' బాలసింగం అన్నాడు.

''సరే వదిలెయ్యి''

''బాస్! రేపు తప్పక పని పూర్తిచేస్తా. లాంగ్‌రేంజ్ రైఫిల్‌తో''

''వద్దు. నా మనసు మార్చుకున్నాను. కంగారు పడకు. నీ డబ్బు పూర్తిగా ఇచ్చేస్తా. ఇంతకీ అది ఎందుకు పడుకుంది?'' శేషాద్రి అడిగాడు.

''ఏదో జ్వరమనుకుంటా. తలమీద ఐస్‌గుడ్డ వేశారు''

శేషాద్రి ఫోను పెట్టేశాడు.

''హమ్మయ్య్య మాయదారి జ్వరం తనని బతికించింది. గోటితో అయ్యేపనికి గొడ్డలుపయోగించి ఉరిస్తంభం ఎక్కాల్సివచ్చేది. నయం బాలసింగం తొందరపడలేదు.

ఇప్పుడు 'వసా పాలింగా' తనకు సహాయం చేస్తుంది. సౌందర్యనాయకికి జ్వరం వచ్చింది. ఒక కొలీగ్గా ఆమెను చూడడానికి వెడతాడు. తను ఆరంగుళాల పోలింగాను ఆమె దుప్పట్లో పెట్టడం ఎంతసేపు. ఆ రాక్షసి ముండాపాము చురుక్కును ఆమెను గుచ్చడం - వారం రోజుల్లో అది చచ్చడం ఎంతసేపు. సేఫ్ అండ్ ఫౌండ్ ప్లాన్''

శేషాద్రి చకచకా డ్రెస్సు చేసుకున్నాడు.

లేబరేటరీలో వేసుకునే తెల్లటి డ్రిల్లు కోటు వేసుకున్నాడు.

చీకట్లు ముసురుకుంటున్నాయి. లేబరేటరీ వాచ్‌మేన్ శేషాద్రిని చూసి తాళం తెరిచాడు.

లోపలకు వెళ్లి లైటువేశాడు శేషాద్రి. చీకట్లో చాలా ఏక్టివ్‌గా వున్నాయి పాములు. 'వసాలింగా' వున్న వైపు నడిచాడు. ఒక చిన్న సీసాలో పెద్ద సైజు వానపాములా వుందది. హఠాత్తుగా చూస్తే జెర్రి అనుకుంటారు.

''మైడియర్ పోలింగా నాతో రా - సౌందర్యనాయకిని ముద్దుపెట్టుకుందువుగాని'' అని ఆ సీసా కోటు జేబులో వేసుకున్నాడు వికృతంగా నవ్వుకుంటూ శేషాద్రి.

బయటకు వచ్చి కారు తీసుకుని సౌందర్యనాయకి ఇంటివైపు బయలుదేరాడు.

★ ★ ★

సౌందర్యనాయకి ముఖం కుచించుకుపోయింది. తీవ్ర జ్వరం. శరీర అవయవాలను తినే బాక్టీరియా. వైటల్ ఆర్గాన్స్ ఒక్కొక్కటే నీరసిస్తున్నాయి... ప్రేతకళ తాండవిస్తోంది ఆమె ముఖంలో.

శేషాద్రిని చూసి సౌందర్యనాయకి తండ్రి ఎదురు వెళ్లాడు. ''రండి'' అన్నాడు.

''ఎల్లా వుంది జ్వరం?'' ఆదుర్దా కంఠంలోకి రప్పించి అన్నాడు.

''ఏం చెప్పమంటారు బాబూ. అంతా ఆ దేముడి దయ. ఆమె తల్లి గొల్లుమంది.


తండ్రి కళ్లనీళ్లు తుడుచుకున్నాడు.

''ఏమే! నన్నే బెదిరిస్తావా? జిమ్మర్‌మేన్‌కి చెప్తావేం? చూడు నిన్నేం చేస్తానే'' అని మనసులో పళ్లు కొరికాడు. చేతికిగ్లోవ్స్ వేసుకుని ఆమె మెడదగ్గర కాటేసింది. ఆ పాము. లాఘవంగా దాన్ని పట్టుకుని మళ్లీ కోటుజేబులో సీసాలో వేసేశాడు. శేషాద్రి అనుకున్న పని చాలా సులువుగా అయిపోయింది.

''భయపడకండి! తగ్గిపోతుంది'' అని బయటకు వచ్చాడు. అప్పుడు చూశాడు, ఆమెను ట్రీట్‌చేస్తున్న డాక్టర్ తన వెనకే రావడం.

''ఎక్స్‌క్యూజ్‌మీ! మీరు మెడికల్ ప్రొఫెషన్‌లో వున్నారా?'' అడిగాడతను.

శేషాద్రి వెనుక్కు తిరిగి చార్మింగ్‌గా నవ్వుతూ



అన్నాడు ''బేసిక్‌గా డాక్టర్నే. లేబరేటరీలో అప్లయిడ్ రీసెర్చి''

''ఐసీ... యునో ది పేషంట్ ఈస్ సఫరింగ్ ఫ్రం ఎక్యూట్ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ - నో క్యూర్ - సారీ - షి విల్‌నాట్ సర్వైవ్. డెత్ ఈజ్ ఇమ్మినెంట్''

శేషాద్రి పాముకరిచినవాడిలా ఉలిక్కిపడ్డాడు. అనవసరంగా ఇంత దూరం వచ్చాడు. బాలసింగానికి డబ్బిచ్చాడు. డనవసర శ్రమ! దీని మొనాన్న దీన్ని వదిలేస్తే ఈ ఇన్ఫెక్షన్‌కి చచ్చుండేది అరెరే''

శేషాద్రి ఫీలింగ్స్‌ని ఆ డాక్టర్ ఇంకో రకంగా అర్థం చేసుకున్నాడు.

''సారీ! మిమ్మల్ని బాధపెట్టినట్టున్నాను. బట్ ట్రూత్ ఈజ్ ట్రూత్ అండ్ ఇట్ ఈజ్ బిట్టర్.

★ ★ ★

రెండు రోజులు గడిచాయి. ఎడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో చెప్పాడు. సౌందర్యనాయకి తండ్రి వస్తే ఫ్యూనరల్ ఎక్స్‌పెన్సెస్ రూల్స్‌ప్రకారం ఇవ్వమని - మూడు వేలు.

మూడు రోజులు గడిచినా ఆయన రాలేదు. నాలుగోరోజు ఆమెను ట్రీట్‌చేస్తున్న డాక్టరుకు ఫోన్ చేశాడు.

''షి ఈజ్‌స్టిల్‌ఫైటింగ్'' అన్నాడాయన. అతని గొంతులో నిరాశ ధ్వనించింది చూచాయగా. లేక అలా అని శేషాద్రికి విన్పించిందా!

శేషాద్రి నిశ్చింతగా వున్నాడు.

'వసాపోలింగా' విషం తనని మోసం చెయ్యదు. అది పనిచేస్తుంది. ఎనీవే నో ప్రాబ్లెం.

వారం గడిచింది.

పరీక్షలు రాసిన విద్యార్థి ఫలితాలకోసం ఎదురుచూసినట్టు ఎదురుచూశాడు శేషాద్రి.

ఉత్కంఠ భరించలేక ఎనిమిదోరోజు సౌందర్యనాయకి ఇంటికి వెళ్లాడు.

సౌందర్యనాయకి మంచంమీద కూర్చుని వుంది.

తల్లి ఇస్తున్న హార్లిక్స్ తాగుతోంది. శేషాద్రిని చూడగానే నవ్వుతూ అంది. ''చల్లని మాట చెప్పావు బాబూ... భయపడకండి... తగ్గిపోతుందని'' పిల్లకు గండం గడిచింది. ఆమె తల్లి సంబరంగా అంది. శేషాద్రి మొహం పాలిపోయింది.

అనుమానంగా చూశాడు ఆమెను అనారోగ్యపు లక్షణాలు సూర్యోదయాన్నే విరిగిపోయే చీకటిలా విరిగిపోతోంది. కొత్త చిగురులా ఆరోగ్యపు చిగురు వేస్తూ వుంది.

మెదడగ్గర చురుక్కుమంది శేషాద్రికి...

మెండీస్ చెప్పిన మాటలు హఠాత్తుగా గుర్తుకొచ్చాయి శేషాద్రికి.

''చిన్నదైనా దారుణమైనది ఈ పాము. డన్‌లప్ లెదర్‌గ్లావ్స్ వేసుకోవాలి. పైన బట్ట కప్పుకోవాలి. ఏ చిన్న సందు దొరికినా - చీమ దూరే సందు చాలు. ఇది దానిలో దూరిపోతుంది. కాటేస్తుంది. దీని కాటు తిన్నవాడికి ఆ విషయం తెలియదు''

మెదడులో ఆటంబాంబులా పేలాయి ఆ మాటలు. జూపిటర్‌మీద షూమేకర్ లెవీస్ తోకచుక్కలు పేలినట్టు శేషాద్రి తలలో పేలాయి. ఈ వసాపోలింగా తనని కాటేసింది. సరిగ్గా ఎనిమిదిరోజుల క్రితం. ఇన్నాళ్లూ ఆ విష ప్రభావం కనపడలేదు. ఇప్పుడు...

సౌందర్యనాయకిని ట్రీట్‌చేస్తున్న డాక్టర్ దగ్గరగా వచ్చి నవ్వుతూ అన్నాడు.

''విచిత్రం - అద్భుత విచిత్రం నరమాంసభక్షకి ఆ బాక్టీరియా ఎలా మాయమైందో తెలీదు. నో మెడిసిన్ - నో ఇంజెక్షన్''


ఆ ఇద్దరికీ తెలియదు వసాపోలింగా విషం ఈ వ్యాధికి పనిచేస్తుందని. స్నేక్ వాక్సిన్ చెయ్యడానికి

మాత్రమేకాదు''

శేషాద్రి ముఖం వికృతంగా మారింది. మరణయాతన అతని ముఖంలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

''డాక్టర్! ఆర్ యూ ఆల్‌రైట్'' అన్న మాటలు శేషాద్రికి ఎక్కడో దూరంగా వినపడినట్టు వినపడ్డాయి.

★



డిజైన్ : స్నేహసుధ (విశాఖపట్నం)